శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

అడ్మిన్ ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

30-04-2026 నుండి 06-05-2026

గత రెండు రోజుల వాతావరణం

రాష్ట్రంలో గత రెండు రోజులుగా వాతావరణం పాడిగా కొనసాగింది. గరిష్ట ఉష్ణోగ్రతలు 37 నుండి 38 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రతలు 26 నుండి 27 డిగ్రీల సెల్సియస్ గాను నమోదయ్యాయి.

వచ్చే ఐదు రోజుల వాతావరణ సూచన

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం పగటి ఉష్ణోగ్రతలు 38 నుండి 39 డిగ్రీల సెల్సియస్ మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు 26 నుండి 28 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

కూరగాయలు

- వేసవి లో లోతు దుక్కులు చేసుకోవాలి. తద్వారా భూమి లో ఉండే శీలింధ్రపు సిద్ధ బీజాలు, భూమి లో ఉండే కీటకాల కోశస్థ దశలు నశిస్తాయి.
- ఉదయం లేదా సాయంత్రం సమయంలో అవసరానికి అనుగుణంగా నీరు పేట్టాలి.
- నేల సారాన్ని పెంచడానికి, సేంద్రియ పదార్థాల శాతాన్ని మెరుగుపరచడానికి మరియు నేలలో తేమ నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి నాటే ముందు సేస్బానియా, సన్‌హెంప్ లేదా బొబ్బర వంటి పచ్చి ఎరువుల పంటలను సాగు చేసి నేలలో కలపాలి.
- కూరగాయ పంటల్లో అధిక వేడి నుండి ఉపశమనం కోసం 2 శాతం (లీటరు నీటికి 20 గ్రా.) యూరియా లేదా 0.5 శాతం పొటాషియం నైట్రేట్ (లీటరు నీటికి 5 గ్రా.) పిచికారీ చేయాలి
- ఎకరాకు 20 పసుపు + 20 నీలం జిగురు అట్టలు ఏర్పాటు చేసి వైరస్ తెగుళ్లను వ్యాప్తి చేసే తెల్లదోమ, తామర పురుగులను నియంత్రించాలి.
- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులను మరియు వైరస్ తెగుళ్ల వాహకాలను నివారించడానికి ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ/లీ లేదా ఫిప్రోనిల్ @ 2 మి.లీ/లీ పిచికారీ చేయాలి
- కాయ తొలిచే పురుగులు మరియు పాము పాడ నియంత్రణకు ఫ్లుబెండియమైడ్ + థయాక్లోప్రిడ్ @ 0.5 మి.లీ/లీ లేదా స్పినోసాడ్ @ 0.3 మి.లీ/లీ పిచికారీ చేయాలి
- **అధిక ఉష్ణోగ్రతలలో వేప మూనె లేదా సేంద్రీయ మందులు ఉపయోగించడం మంచిది.**
- **మిర్చి**

  - పూర్తిగా పండిన పచ్చ లేదా ఎర్ర మిరపకాయలను 7–10 రోజుల వ్యవధిలో కోయాలి. తడి సమయంలో కోయకూడదు, ఉదయం లేదా సాయంత్రం కోయాలి.
  - మిరపకాయలను పలుచగా పరచి7–10 రోజులు ఎండలో ఆరబెట్టాలి. తరచూ తిప్పాలి మరియు నేలపై నేరుగా వేయకూడదు. పూర్తిగా ఆరిన తర్వాత (8–10% తేమ) గోనె సంచుల్లో చల్లని, పొడి ప్రదేశంలో నిల్వ చేయాలి.

- **బంగాళదుంప** - మార్కెట్‌కు పంపే ముందు గడ్డలను గ్రేడింగ్ (రకాలుగా విభజించడం) చేయండి; పాడైపోయిన లేదా దెబ్బతిన్న గడ్డలను ఏరివేసి చల్లని ప్రదేశంలో భద్రపరచండి.

పండ్లు

- **మామిడి**

➢ పండు అభివృద్ధి చెందుతున్న సమయంలో, మంచి రుచి మరియు నాణ్యత కోసం, పంట కోతకు 30 రోజుల ముందు నీటి తడిని ఆపివేయాలి.

➢ పండు ఈగలను సమర్థవంతంగా నియంత్రించడానికి ఎకరానికి 4-5 చొప్పున మిథైల్యూజినాల్ రోమోన్ ఉచ్చులను ఏర్పాటు చేయాలి. మొలాసిస్ లేదా బెల్లంపాకం 200గ్రా ప్రోఫినోఫాస్ 25 మి. లీ. 2 లీటర్ల నీటిలో కలిపి ఎరమందు పళ్ళెంలో ఉంచిన యెడల ఈగలు ఆకర్షింపబడి నాశనమవుతాయి.

- **నిమ్మమరియు బత్తాయి**

➢ నిమ్మ మరియు బత్తాయి తోటలలో కాయ రాలకుండా నివారించడానికి మరియు కాయచక్కగా పెరగడానికి నేలలో తగినంత తేమను కాపాడుకోవాలి. నిమ్మ మరియు బత్తాయి తోటలలో, పూర్తిగా పక్వానికి వచ్చిన "కత్తెరకాపు" పండ్లను కోసి మార్కెట్ చేసుకోవాలి.

➢ బత్తాయిలో మంగు నివారణకు, సల్ఫర్ (3 g/l) లేదా ఓమైట్ (2 ml/l) లేదా డైకోఫాల్ (5 ml/l) లేదా ఫాసలోన్ (3 ml/l) పిచికారీ చేయాలి.

- **నేరేడు** - మే నెలలో పండ్లు ఊరే దశలో, ఎకరానికి 2–3 కిలోల కాల్షియం నైట్రేట్ ను ఫర్టిగేషన్ ద్వారా ఇవ్వాలి. దీనివల్ల పంటకు కాల్షియం మరియు నైట్రోజన్ సమృద్ధిగా అందడంతో పండ్ల నాణ్యత, పరిమాణం మెరుగుపడటంతో పాటు పగుళ్లు తగ్గి, నిల్వ సామర్థ్యం పెరుగుతుంది.

ఔషధ మరియు సుగంధ మొక్కలు

- **అలోవెరా:** సగటుగా హెక్టారుకు 15 టన్నుల ఆకుల దిగుబడి పొందవచ్చు. రసాలు, కాస్మెటిక్స్ మరియు జెల్‌ల వంటి ఉత్పత్తుల కోసం ఆకులను త్వరగా స్థానిక ప్రాసెసింగ్ యూనిట్లకు తరలించాలి.
- **అశ్వగంధ:** ఆరు వారాల వయస్సు గల నాట్లను 60 X 60 సెం.మీ. దూరంతో ప్రధాన పొలంలో నాటాలి మరియు అవసరం లేని మొక్కలను తొలగించడం (తిన్నింగ్) చర్యలను నిర్వహించాలి.
- **లెమన్‌గ్రాస్:** పంట కోత తరువాత 15–20 రోజులకు కలుపు మొక్కల పెరుగుదలను నియంత్రించేందుకు ఒకసారి కలుపు తొలగింపు మరియు భూమిని సడలించడం చేయాలి.
- **జెరానియం:** పంట కోత చేపట్టాలి. ప్రతి 4 నెలలకు ఒకసారి కొమ్మలను 15–20 సెం.మీ. మిగిలేలా కత్తిరించాలి. విల్ట్ (వాడిపోవడం) లక్షణాలు కనిపిస్తే, ప్రతి నెలకు ఒకసారి కార్బెండాజిమ్ 1 గ్రా/లీటర్ నీటిలో కలిపి మొక్కల వేర్ల వద్ద పోయాలి.
- **పుదీనా:** పంట ప్రారంభ దశల్లో నియమిత వ్యవధుల్లో నీటిపారుదల, కలుపు తొలగింపు మరియు గొయ్యికొట్టడం చేయాలి.

- **తులసి:** తులసిని ఆకుల కోసం సాగు చేస్తారు కాబట్టి, నేలలో పోషకాలను తరచుగా పునరుద్ధరించడం అవసరం. ఈ పంటకు సిఫారసు చేసిన ఎరువుల మోతాదు హెక్టారుకు 120 కిలోల నత్రజని (N), 60 కిలోల ఫాస్ఫరస్ (P_2O_5) మరియు 60 కిలోల పొటాష్ (K_2O).
- **ధనియాలు** - పంట కోత తర్వాత 2-3 రోజులు ఆరబెట్టి, ఆపై నూర్పిడి మరియు శుభ్రం చేసిన విత్తనాలను గన్నీ సంచులలో భద్రపరచండి.
- **మెంతులు** - పంట పూత మరియు కాయ దశలో ఉన్నప్పుడు తేలికపాటి నీటి తడులు అందించాలి. కోత కోసిన తర్వాత, ఆ మొక్కలను పొలంలోనే 2 నుండి 3 రోజుల పాటు ఆరబెట్టాలి.
- **ఆయిల్ పామ్**

  - పెరిగిన ఆయిల్‌పామ్ తోటల్లో ప్రతి మొక్కకు రోజుకు 160–200 లీటర్ల నీరు ఇవ్వాలి, తోటల్లో నెలకు ఒకసారి ఫర్టిగేషన్‌గా ప్రతి ఎకరానికి యూరియా 5 కిలోలు, డి.ఏ.పీ 3 కిలోలు, ఎం.ఓ.పీ 5 కిలోలు, మెగ్నీషియం సల్ఫేట్ 1.2 కిలోలు మరియు బోరాక్స్ 240 గ్రాములు డ్రిప్ ద్వారా ఇవ్వాలి.
  - కొమ్ము పురుగు వ్యాప్తిని అరికట్టడానికి తోటలోని ఎరువుల కుప్పలు, చెత్త దిబ్బలు మరియు చనిపోయిన కాండాలను తొలగించి, హెక్టారుకు ఒక ఫెరోమోన్ ట్రాప్‌ను 10 అడుగుల ఎత్తులో అమర్చడం శ్రేయస్కరం.

పూలు

- **గులాబీ** - తీవ్రమైన ఎండల వల్ల మొక్క ఎండిపోకుండా ఉండటానికి, ప్రాణాలను కాపాడే నీటిపారుదల ఇవ్వాలి. మొక్కల చుట్టూ పెరిగే అనవసరపు గడ్డి మరియు కలుపు మొక్కలను నేరుగా చేతితో కలుపు తీయడం ప్రధానం.
- **మల్లె** - మల్లె సాగులో, పూల వినియోగాన్ని బట్టి కోత సమయం మారుతుంది. మారె విడి పూలుగా పంపించాలనుకుంటే, వాటిని మొగ్గ దశలోనే కోయాలి. అదేవిధంగా, సుగంధ తైలం (Essential Oil) తీయడానికి అయితే, పూర్తిగా వికసించిన పూలను తెల్లవారుజామునే, పగటి ఉష్ణోగ్రతలు పెరగకముందే, అంటే ఉదయం 8 గంటల లోపు కోయాలి.